# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



**విలేఖరులు కావలెను...**


మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



సంపుటి : 01 సంచిక : 113 | మంగళవారం డిసెంబర్ 17 2024 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 4 | వెల-4


## రాష్ట్ర ప్రభుత్వం ఏ జిల్లానూ రద్దు చేయదు



**- మంత్రి పొంగులేటి**

హైదరాబాద్:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ జిల్లానూ రద్దు చేయదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. పాత జిల్లాలను రద్దు చేయాలన్న ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు. శాసనమండలిలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం వద్దకు నిధుల కోసం తరచూ వెళ్తాయని.. వెళ్లిన ప్రతిసారీ నిధులు రావని చెప్పారు. గతంలో భారాస హయాంలో ఎన్ని నిధులు వచ్చాయో తెలుసని ఎద్దేవా చేశారు. ఇది పేదల ప్రభుత్వమని.. పేదల కోసం పని చేస్తుందని పేర్కొన్నారు.



## జాబ్ క్యాలెండర్ మేరకు నోటిఫికేషన్లు

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

ఉద్యోగ ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షల నిర్వహణ చేపడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేపడుతున్నట్లు వివరించారు. ఉద్యోగాల భర్తీ కోసమే జాబ్ క్యాలెండర్ ప్రకటించామని.. దశలవారీగా భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. జాబ్ క్యాలెండర్ మేరకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని పేర్కొన్నారు.రేషన్ కార్డుల లెక్కలు పొంతన లేకుండా ఉన్నాయని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. కాకినాడ పోర్టుకు రేషన్ బియ్యం పోతోందని అనుమానాలు వ్యక్తం చేశారు. దీనికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా వాస్తవమన్నారు. ప్రజలు దొడ్డు బియ్యం తినట్లేదని.. సన్న బియ్యం ఇవ్వాలనే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు.



## ఐదు ఆర్డినెన్స్‌లకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయం వేదికగా జరిగిన తెలంగాణ కేబినెట్ భేటీ ముగిసింది. ఐదు ఆర్డినెన్స్ లకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ముఖ్యంగా రైతు భరోసా పై కేబినెట్‌లో కీలకంగా చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లో సంకాంత్రి నుంచి అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అంతేకాదు.. ఆర్వోఆర్ చట్టంపైనా సుదీర్ఘంగా చర్చించారు. ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామ పంచాయతీలను సమీప మున్సిపాలిటీల్లో విలీనానికి ఆమోదం తెలిపారు.

## ఆ విషయం తెలిసే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు



హైదరాబాద్:
బీఆర్ఎస్‌పై మరోసారి ఫైరయ్యారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. ఆ పార్టీ ఎమ్మెల్యేలను కేసీఆర్ హాలా గాళ్లను చేస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం(డిసెంబర్16)కోమటిరెడ్డి అసెంబ్లీలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.

'గతంలో కాంగ్రెస్ పార్టీకి ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా భట్టి విక్రమార్క రోజు సభకు వచ్చారు.ఇప్పుడు 38 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ ఎందుకు సభకు రావడం లేదు?ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి కంటే ఎక్కువ విలువ ప్రతిపక్ష నాయకుడికి ఉంటుంది.భవిష్యత్తులో బీఆర్ఎస్ ఖతం అవుతుంది అని కేసిఆర్ ముందే తెలుసుకొని సభకు రావడం లేదు. బీఆర్ఎస్ సభలో ఎంత అరిచి గీ పెట్టినా ఉపయోగం ఉండదు'అని కోమటిరెడ్డి స్పష్టం చేశారు.
కాగా, సోమవారం అసెంబ్లీలో లగచర్ల రైతులకు బేడీలు వేసిన అంశంపై చర్చించాలని బీఆర్ఎస్ పట్టుబట్టిన విషయం తెలిసిందే. దీనికి ఒప్పుకోని ప్రభుత్వం టూరిజం పాలసీని చర్చకు పెట్టింది. దీంతో సభలో తీవ్ర గందరగోళం రేగి సభ మంగళవారానికి వాయిదా పడింది.




## బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత ఎవరు? చాన్స్ హరీశ్‌కేనా..?

- బీఏసీ మీటింగ్స్ కు హరీశ్ రావు
- సభకు వస్తున్నా వెళ్లని కేటీఆర్
- కేసీఆర్ తర్వాత ఆయనేనా..?
- ఏడాది దాటినా నియమించని గులాబీ బాస్
- ఇప్పటికే హాట్ టాపిక్ గా కేసీఆర్ గైర్హాజరు
- డిప్యూటీ లీడర్ చాన్స్ హరీశ్ కేనా..?

హైదరాబాద్:

బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉప నేత ఎవరన్నది చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రభుత్వం కొలువు దీరి ఏడాది గడిచినా గులాబీ పార్టీ ఇప్పటి వరకు ఎల్పీ డిప్యూటీ లీడర్ ను ప్రకటించలేదు. ఎల్పీ లీడర్ గా ఉన్న కేసీఆర్ బడ్జెట్ సెషన్ లో ఒక్క సారే సభకు హాజరయ్యారు. అధికార పక్షం ఎన్నిసార్లు ఆహ్వానించినా అటు వైపు చూడటం లేదు.

02

## ఇక్కడ వదిలేస్తారు... అక్కడ పట్టుకుంటారు...

ఇదేం చీకటి దందా అంటూ సాటి అధికారి మందలింపు...
మేడిపల్లి ...కథలాపూర్... కోరుట్ల....మండలాలు... టూ ఆర్మూర్...
కోరుట్లకు చెందిన ఉన్నత అధికారి కనుసన్నల్లోనే ఈ మాఫియా
త్వరలో ఆధారాలతో మీ """""రణం""""" దిన పత్రికలో....

## పురిటి నొప్పులతోనే గ్రూప్-2 పరీక్ష రాసి..!

బల్మూరు:
నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. పురిటి నొప్పులతోనే ఓ అభ్యర్థి గ్రూప్-2 పరీక్ష రాశారు. బల్మూరు మండలం బాణాల గ్రామానికి చెందిన రేవతి నాగర్ కర్నూల్ పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రూప్-2 పరీక్ష రాసేందుకు వెళ్లారు. పరీక్ష రాస్తున్న సమయంలోనే ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి. అప్రమత్తమైన పరీక్ష నిర్వహణ సిబ్బంది.. ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. అందుకు ఆమె అంగీకరించలేదు. పరీక్ష రాస్తానని చెప్పారు. ఆమె కాన్పు తేదీ ఇవాళే కావడంతో అందరూ కాస్త ఆందోళనకు గురయ్యారు.



02

## హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**- గతంల ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలుగా నమోదు**

**హైదరాబాద్, డిసెంబర్ 16**

హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4,

మిగతాద్ది 2 లో



# సంపాదకీయం

## మంచినీళ్ల కుండ



'చదువని వాడజ్ఞుండగు! చదివిన సదసద్వివేక చతురత గలుగున్ !' అంటాడు పోతన తన ఆంధ్ర మహా భాగవతంలో. చదవకపోతే ఏమీ తెలీదు, చదువుకుంటేనే మంచీ చెడుల వివేకం కలుగుతుందిబీ అందుకే, 'చదువంగ వలయు జనులకు! చదివించెద నార్యులొద్ద, చదువుము తండ్రీ!' అని ప్రహ్లాదుడికి తండ్రి హిరణ్యకశ్యపుడితో చెప్పిస్తాడు. నిజంగానే ఆ గురువుల దగ్గరి చదువేదో పూర్తికాగానే, 'చదివించిరి నను గురువులు! చదివితి ధర్మార్థ ముఖ్య శాస్త్రంబులు! నే/ జదివినవి గలవు పెక్కులు! చదువులలో మర్మ మెల్ల జదివితి తండ్రీ!' అని జవాబిస్తాడు ప్రహ్లాదుడు. కొడుకుకు కలిగిన వివేకం తండ్రి కోరుకున్నదేనా అన్నది పక్కనపెడితే, చదువనేది భిన్న ద్వారాలు తెరుస్తుందన్నది నిజం. ప్రహ్లాదుడు పుట్టు వివేకి కాబట్టి, తనకు కావాల్సిన సారాన్ని గ్రహించగలిగాడు. అందరికీ అలాంటి గుణం ఉంటుందా అందుకే, 'చదువులన్ని చదివి చాలవివేకియౌ/ కపటికెన్న నెట్లు కలుగు ముక్తి/ దాలిగుంటగుక్క తలచిన చందము' అన్నాడు వేమన. 'చదువులెల్ల చదివి సర్వజ్ఞుడై యుండి'నప్పుడు కూడా ఉండే బలహీనతలను ఎత్తిపొడిచాడు. ఆత్మసారం తెలుసుకోవడమే ముఖ్యమన్నాడు. అతడు 'బాగా చదువుకున్నవాడు' అంటే లోకాన్ని బాగా అర్థం చేసుకున్నవాడు, పరిణత స్వభావం ఉన్నవాడు, గౌరవనీయుడు, ఒక్క మాటలో వివేకి అని! వివేకం అనేది ఎన్నో గుణాలను మేళవించుకొన్న పెనుగుణమే కావొచ్చు. అయినా అదొక్కటే చాలా 'చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా/ చదువు నిరర్థకమ్ము' అన్నాడు భాస్కర శతకకర్త మారవి వెంకయ్య. 'బదునుగ మంచి కూర నలపాకము చేసిననైన నందు నిం/పొదవెడు నుప్పులేక రుచి బుట్టగ నేర్చునటయ్య భాస్కరా!' అని ప్రశ్నించాడు. కూరకు రుచి తెచ్చే ఉప్పులాగే జీవితంలో 'యించుక' రసజ్ఞత ఉండాలి. చాలామందిలో ఆ సున్నితం, ఆ సరస హదయం లోపించడం వల్లే సంబంధాలు బండబారుతున్నాయి. అందుకే వివేకం, రసజ్ఞతలను పెంచే చదువు ముఖ్యం. ఈ చదువు తరగతి చదువు కాదని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తరగతి గదిలోనే ఇవి అలవడితే అంతకంటే కావాల్సింది ఏముంది! ప్రపంచంలోకి దారి చూపే చదువు, ప్రపంచాన్ని చేరువ చేసే చదువు సాహిత్య రూపంలో ఉంటుంది. ఆ సాహిత్యం మంచి పుస్తకం రూపంలో హస్తభూషణమై ఉంటుంది. మనుషుల వివేకాన్ని కొలవదలిచినవాళ్లు 'ఇప్పుడు ఏం చదువుతున్నారు ' అని అడుగుతారు. చదవడం మాత్రమే సరిపోదు, ఆ చదువుతున్నది ఏమిటి 'నీ దగ్గర ఎన్ని పుస్తకాలు ఉన్నాయన్నది విషయం కాదు, నీ దగ్గరున్న పుస్తకాలు ఎంత మంచివి అన్నదే ముఖ్యం' అంటాడు గ్రీకు తత్వవేత్త సెనెకా. మంచిని ఎలా కొలవాలి 'మనల్ని గాయపరిచే, పోటుపొడిచే పుస్తకాలే మనం చదవాలి. తల మీద ఒక్క చరుపు చరిచి మేలుకొలపకపోతే అసలంటూ ఎందుకు చదవడం' అంటాడు రచయిత ఫ్రాంజ్ కాఫ్కా. చదవడమే పెద్ద విషయం అయిన కాలంలో, దానికి ఇన్ని షరతులా అన్న ప్రశ్న రావడం సహజమే. ఎందుకంటే, 'నేషనల్ లిటరసీ ట్రస్ట్' నివేదిక ప్రకారం, భారతీయ చిన్నారుల్లో చదవడం దాదాపు సంక్షోభం స్థాయికి పడిపోయింది. 5-18 ఏళ్లవారిలో కేవలం మూడింట ఒక్కరు మాత్రమే తమ ఖాళీ సమయంలో చదవడాన్ని ఆనందిస్తామని చెప్పారు. కేవలం 20 శాతం మంది మాత్రమే, ప్రతిరోజూ ఏదో ఒకటి చదువుతున్నామని జవాబిచ్చారు. చదివే అలవాటును పెంచకపోతే, వికాసానికి దారులు మూస్తున్నట్టే! ఆధునిక తరానికి చదవడం మీద ఉత్సాహం కలిగించేలా, అయోమయ తరానికి రసజ్ఞత పెంచేలా 'హైదరాబాద్ బుక్ ఫెయిర్' డిసెంబర్ 19 నుంచి 29 వరకు పాటు కాళోజీ కళాక్షేత్రం (ఎన్టీఆర్ స్టేడియం)లో జరగనుంది. మధ్యాహ్నం పన్నెండు నుంచి రాత్రి తొమ్మిది వరకు ఇది కొనసాగుతుంది. తెలుగు, ఆంగ్లం, ఉర్దూ, హిందీలో పేరున్న భిన్న ప్రచురణకర్తలు, విక్రేతలు, రచయితల స్టాళ్లు సుమారు 350 వరకు ఏర్పాటవుతాయి. నూతన పుస్తకాల ఆవిష్కరణలు, ఉపన్యాసాలు ఉంటాయి. 1985 నుంచి జరుగుతున్న ఈ బుక్ ఫెయిర్‌ను ఈసారి పదిహేను లక్షల మంది సందర్శిస్తారని అంచనా. 'మనం అనేక పండుగలు చేసుకుంటాం. కానీ పుస్తకాల పండుగ ప్రత్యేకమైనది. పెద్ద జాతరలో మంచినీళ్ల కుండ లాంటిది బుక్ ఫెయిర్. ఏ రకమైనా కావొచ్చుగాక, అసలు పుస్తకాల వైపు రాగలిగితే మనిషికి వివేకం, వివేచన పెరుగుతాయి. జీవిత సారాన్ని అందించేదే కదా పుస్తకమంటే! 'ఏడు తరాలు' లాంటి నవలకు మనం ఎట్లా కనెక్ట్ అయ్యాం! పుస్తకాలు, అక్షరాలు లేకపోతే మనం ఎక్కడుండేవాళ్లం అందుకే ఈసారి నచ్చిన, మెచ్చిన, ప్రభావితం చేసిన పుస్తకం అంటూ పుస్తకం కేంద్రకంగా కొన్ని సెషన్లు నిర్వహిస్తున్నాం' అని చెబుతున్నారు బుక్ ఫెయిర్ అధ్యక్షుడు 'కవి' యాకూబ్. అయితే, పుస్తకాల దుకాణాల కన్నా, దగ్గర్లోని బజ్జీల బండికి గిరాకీ ఎక్కువ అనే వ్యంగ్యం మన దగ్గర ఉండనే ఉంది. అన్నింటిలాగే ఇదీ ఒక ఔటింగ్, ఒక వినోదం, బయటికి వెళ్లడానికి ఒక సాకు... లాంటి ప్రతికూల అభిప్రాయాలు ఉండనే ఉన్నాయి. ఏ వంకతో వెళ్లినా దేవుడి దగ్గరికి వెళ్లగానే భక్తిగా కళ్లు మూసుకున్నట్టు, పుస్తకం చూడగానే ఆర్తిగా చేతుల్లోకి తీసుకుంటున్నప్పుడు ఏ కారణంతో వెళ్తేనేం కాకపోతే వ్యక్తిత్వానికి సరిపడే, వివేకం- రసజ్ఞతలను పెంచే పుస్తకాలను ఎంపిక చేసుకోవడమే పెద్ద పని. దానికోసం కొంత పొల్లు కూడా చదవాల్సి రావొచ్చు. కానీ క్రమంగా ఒక ఇంట్యూషన్ వృద్ధి అవుతుంది. అదే చదువరి పరిణతి.

# హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

మొదటిపేజీ తరువాయి

చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శనగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాంద్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహీర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.

# తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

**ఇంటర్ మొదటి సంవత్సరం..**

05-03-2025 - సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1
07-03-2025 - ఇంగ్లిష్ పేపర్-1
11-03-2025 - గణితం పేపర్-1ఏబీ బోటనీ పేపర్-1బీ పొలిటికల్ సైన్స్ పేపర్-1
13-03-2025 - గణితం పేపర్ -2బిబీ జువాలజీ పేపర్-1బీ హిస్టరీ పేపర్-1
17-03-2025 - ఫిజిక్స్ పేపర్-1బీ ఎకనామిక్స్ పేపర్-1
19-03-2025 - కెమిస్ట్రీ పేపర్-1బీ కామర్స్ పేపర్-1
21-03-2025 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1బీ బ్రిడ్జ్ కోర్సు గణితం పేపర్-1 (బైపీసీ విద్యార్థులకు)
24-03-2025 - మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1బీ జాగ్రఫీ పేపర్-1

**ఇంటర్ ద్వితీయ సంవత్సరం**

06-03-2025 - సెంకడ్ లాంగ్వేజ్ పేపర్-2
10-03-2025 - ఇంగ్లిష్ పేపర్-2
12-03-2025 - గణితం పేపర్-2ఏబీ బోటనీ పేపర్-2బీ పొలిటికల్ సైన్స్ పేపర్-2
15-03-2025 - గణితం పేపర్ -2బిబీ జువాలజీ పేపర్-2బీ హిస్టరీ పేపర్-2
18-03-2025 - ఫిజిక్స్ పేపర్-2బీ ఎకనామిక్స్ పేపర్-2
20-03-2025 - కెమిస్ట్రీ పేపర్-2బీ కామర్స్ పేపర్-2
22-03-2025 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2బీ బ్రిడ్జ్ కోర్సు గణితం పేపర్-2 (బైపీసీ విద్యార్థులకు)
25-03-2025 - మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2బీ జాగ్రఫీ పేపర్-2

# బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత ఎవరు? ఛాన్స్ హరీశ్‌కేనా..?

మొదటిపేజీ తరువాయి

ఇటీవల ఫాంహౌస్ కు పిలిచి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేసిన కేసీఆర్.. సభకు మాత్రం రాలేదు. మొదటి నుంచి బీఏసీ (బిజినెస్ అడ్వయిజరీ కమిటీ) సమావేశాలకు మాజీ మంత్రి హరీశ్ రావు హాజరరవుతూ వస్తున్నారు. సభకు రెగ్యులర్ గా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్నా.. బీఏసీ వైపు చూడటం లేదు. సాధారణంగా ఎల్పీ లీడర్ గైర్హాజరైతే శాసన సభలో ఆ పక్షం బాధ్యతనంతా డిప్యూటీ లీడర్ పర్యవేక్షిస్తారు. అయితే ఇన్ని రోజులు గడిచినా డిప్యూటీ లీడర్ ఎవరన్నది గులాబీ బాస్ తేల్చలేదు. మండలిలో శాసన సభాపక్ష నేతగా మధుసూదనాచారిని నియమించారు. ఇక్కడ కూడా ఉప నేతను నియమించలేదు. ప్రస్తుతం అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సాగుతున్నాయి. ఈ సమావేశాలకు మాజీ మంత్రి , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరూ హాజరవుతున్నారు. బీఆర్ఎస్ పక్షం సభలో అనుసరించాల్సిన వ్యూహం విషయంలో హరీశ్ రావే కీలకంగా వ్యవహరిస్తున్నారు. కీలకమైన బీఏసీ మీటింగ్ కూడా హరీశ్ రావే హాజరవుతున్నారు. ఆయన వెంట వేముల ప్రశాంత్ రెడ్డి వెళ్తున్నారు తప్ప.. కేటీఆర్ వెళ్లడం లేదు. దీంతో హరీశ్ రావే డిప్యూటీ లీడర్ గా ఉంటారా... అన్న చర్చ మొదలైంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గైర్హాజరవుతుండటంతో ఉప నేత అంశం తెరపైకి వచ్చింది. ఇవాళ జరిగిన బీఏసీ మీటింగ్ కు సైతం హరీశ్ రావే హాజరయ్యారు. కేటీఆర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేశారు. మినహా బీఏసీ మీటింగ్ కోసం వెళ్లలేదు.

**గతంలో బీఏసీకి నో పర్మిషన్**

ఫిబ్రవరి 8వ తేదీన జరిగిన అసెంబ్లీ బీఏసీ సమావేశానికి బీఆర్ఎస్ పక్షాన హాజరయ్యేందుకు యత్నించిన హరీశ్ రావు కు ఘోర పరాభవం ఎదురైంది. ఆయనను సమావేశానికి సభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అనుమతించలేదు. అప్పుడు కడియం శ్రీహరితో కలిసి హరీశ్ రావు స్పీకర్ చాంబర్ కు వెళ్లగా మంత్రి శ్రీధర్ బాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. స్పీకర్ ఓకే చెబితేనే వచ్చానని హరీశ్ రావు సమాధానం చెప్పగా, తాము ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని శ్రీధర్‌బాబు తేల్చి చెప్పారు. సమావేశానికి అనుమతి లేదని చెప్పగా అక్కడి నుంచి హరీశ్ రావు వెనుదిరిగారు. ఆ తర్వాత ఎప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరిగినా బీఏసీ సమావేశానికి హరీశ్ రావే హాజరవుతున్నారు. అయితే ఎల్పీ నేత కేసీఆర్ అభ్యర్థన మేరకే అనుమతిస్తున్నట్టు సమాచారం.

# పురిటి నొప్పులతోనే గ్రూప్-2 పరీక్ష రాసి..!

మొదటిపేజీ తరువాయి

అయినా, ఆమె పట్టు వదలకుండా పరీక్ష రాస్తానని చెప్పడంతో.. అధికారులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ సంతోష్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం.. పరీక్ష కేంద్రంలో 108 అత్యవసర వాహనాన్ని అందుబాటులో ఉంచారు. ప్రత్యేక వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఆమెకు ఎప్పుడు తీవ్ర నొప్పులు వచ్చినా.. ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అన్నీ సిద్ధంగా ఉంచారు. రేవతి భర్త, ఆమె తల్లి అందుబాటులో ఉన్నారు.

# కేటీఆర్ అరెస్టుపై పొంగులేటి కీలక కామెంట్స్

ఫార్ములా ఈ-కార్ రేస్‌పై విచారణకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. న్యాయ నిపుణుల సలహా మేరకు గవర్నర్ అనుమతి ఇచ్చారన్నారు. ఫార్ములా-ఈ రేస్‌తో వచ్చిన పెట్టుబడుల లెక్క ACB తేల్చుతుందన్నారు పొంగులేటి. ఫార్ములా-ఈ రేస్ అవకతవకలపై కేబినెట్ చర్చించిందని.. ఈ కేసులో అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిదేనన్నారు. కేటీఆర్‌ను విచారించేందుకు అనుమతి ఇప్పటికే లభించిందని అరెస్ట్ చేస్తారో లేదో తెలియదని.. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందన్నారు మంత్రి పొంగులేటి. విచారణకు గవర్నర్ అనుమతి ఇస్తూ జారీ చేసిన ఫైల్‌ను సోమవారం రాత్రి, లేదా మంగళవారం సీఎస్.. ఏసీబీకి పంపిస్తారని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిలో వరదల వల్ల ఏపీకి పెట్టుబడులు వెళ్లే పరిస్థితి లేదన్నారు. వరదల వల్ల ఏపీలో పెట్టుబడులు పెట్టే వారికి భయం పట్టుకుందన్నారు. చంద్రబాబు రాగానే



రియల్ ఎస్టేట్ అమరావతికి పోతుంది అనేది ప్రచారం మాత్రమేనన్నారు మంత్రి. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోలేదని.. హైదరాబాద్, బెంగళూరుకు ఇన్వెస్టర్లు వస్తున్నారన్నారు. చిట్‌చాట్‌లో మంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ విమర్శలకు కౌంటర్ ఇచ్చారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. అప్పులపై బీఆర్ఎస్ నిజాలు తెలుసుకోవాలని సూచించారు. కార్పొరేషన్ పేరుతో చేసే అప్పులు సైతం ప్రభుత్వం ఖాతాలోకి వస్తాయన్న విషయం కేటీఆర్ తెలుసుకోవాలన్నారు. BRS నేతలు మొత్తం లెక్కలు బయటపెట్టాలని.. తెలంగాణకు రూ.7.2 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని పొంగులేటి క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో ఎవరి పాత్ర వారిదేనని, ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడం వాళ్ల హక్కు అన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా కొసరుతో కొట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయనతో వ్యక్తిగతంగా కూర్చొని మాట్లాడాలనే కోరిక ఉందన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై ఎలాంటి వ్యతిరేకత లేదని.. వైఎస్ఆర్ సమయంలోనూ ఇలానే ప్రచారం జరిగిందన్నారు. అదానీ విషయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ పాలసీనే రాష్ట్రంలో అమలు జరుగుతుందన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 16 :**

క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.సోమవారం సీఎం కప్ -2024 జిల్లా స్థాయి క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసినకార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం క్రీడలు యువతకు క్రీడా ప్రాముఖ్యతను చాటి చెప్పే గొప్ప వేదిక అన్నారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారి ప్రతిభను మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో పాల్గొనేలా యువతను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయిలో విజయవంతంగా పోటీలను నిర్వహించడం జరిగిందని నేటి నుండి 4 రోజులపాటు జిల్లా స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జరిగే



క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్నా ప్రతి ఒక్కరికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. గెలుపోటములు సహజమని, కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసమే నిజమైన విజేతలుగా నిలబెడతాయి అన్నారు. యువత చదువుతోపాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా పథకాలు సాధించాలని అన్నారు. క్రీడా నైపుణ్యాన్ని పిల్లల్లో అభివృద్ధి చేయడానికి, నైపుణ్యం కలిగిన కోచ్ లను నియమించడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతానని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కొరకు నిర్మల్ జిల్లాలో స్పోర్ట్స్ పాఠశాల నిర్మించే విధంగా తమవంతు ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం విద్యా, ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని, క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించాలని కోరారు.అనంతరం కలెక్టర్ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభిం చారు.జిల్లా స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో ఈ రోజు కబడ్డీ, ఖోఖో, బేస్ బాల్, సాఫ్ట్ బాల్, ఆర్చరీ, జూడో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా వ్యాప్తంగా 18 మండలాల నుండి సుమారు 1700 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ కమార్ అహ్మద్, ఎఫ్.ఎ. సి.ఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ రవీందర్ గౌడ్, పేటా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య రమేష్, భోజన్న, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సునీల్, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లాలోని న్యాయమ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ప్రతిభ పరీక్షలో సత్తా చాటిన పాఠశాల విద్యార్థి

- అభినందించిన పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 16 :**



తెలుగు ప్రతిభ పరీక్షలో బాసర విద్యార్థి రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను చూపాడు. ఈ నేపథ్యంలో విద్యార్థిని అందరూ అభినందించారు. బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయం పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి నేత్ర కిషోర్ ఈ నెల 13న హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో మన సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు ప్రతిభ పరీక్ష పోటీల్లో రాష్ట్ర స్థాయిలో మొదట స్థానంలో నిలిచి సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతులమీదుగా నగదు బహుమతితో పాటు, జ్ఞాపిక, ప్రశంసా పురస్కారం అందుకున్నాడు. దింతో సోమవారం నేత్రకిశోర్ ను పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ బాబురావు జారికొటే, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సులోచన ఉపాధ్యాయులు అభినందించి శాలువతో సత్కరించారు. విద్యార్థి తండ్రి గుండెల్లి కృష్ణమూర్తిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మా పాఠశాల విద్యార్థి తెలుగు ప్రతిభ పరీక్షలో స్టేట్ ఫస్ట్ రావడం మా పాఠశాలకు గర్వకారణం అని అన్నారు. తెలుగు భాష ఉపాధ్యాయులను అభినందించారు. తెలుగు భాష గొప్పదనం గురించి వివరించారు.

## ద్విచక్ర వాహానం, ఎడ్ల బండి ఢీకొని ఒకరి మృతి

**ముధోల్ ( మన వెలుగు ).డిసెంబర్ 16 :**



పార్డీ మార్గంలోని గుండేగాం వంతెనపై ఆదివారం రాత్రి బైంసా ఏరియా ఆసుపత్రి సోమవారం ఉదయం మృతి చెందాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో 48 సంవత్సరాల బాలాజీ పాటిల్ అనే వ్యక్తి మృతి చెందారు. మృతుడు స్వగ్రామం మహాగం నుండి బైంసాకు వచ్చిన అనంతరం, రాత్రి వేళలో ద్విచక్ర వాహనంపై తిరిగి స్వగ్రామానికి వెళ్ళిపోతున్నాడు.అనుకోకుండా, గుండేగాం గ్రామ వంతెన వద్ద అతని ద్విచక్ర వాహనం ఎడ్ల బండిని ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బాలాజీ పాటిల్ అక్కడే మృతిచెందాడు.

## బిజెపి ఆధ్వర్యంలో ఎస్ఐ కి ఘన సన్మానం



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 16 :**

ముధోల్ పోలీస్ స్టేషన్లో నూతనంగా ఇటీవలే బాధ్యతలను ఎస్ఐ సంజీవ్ కుమార్ ను సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా శాల్వాలతో సన్మానించారు ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ సేవలో అమూల్యమైనవని ప్రజల సమస్యలపరిష్కారానికి న్యాయ పరంగా కృషి చేయాలని ఎస్సైని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోరిపోతున్న, నాయకులు సుదర్శన్,తాటె వర్ రమేష్ సాయినాథ్,లావన్, తదితరులు పాల్గొన్నారు

# దేవరకద్ర నూతన మున్సిపాలిటి ఏర్పాటుపై తొందర ఎందుకు...?

- ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే మున్సిపాలిటీ ఏర్పాట్లు చేయాలి
- దేవాదాయ శాఖ షాపింగ్ కాంప్లెక్స్ ను వెంటనే ప్రారంభించాలి
- దేవరకద్రకు మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూలు అనువైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలి
- బిజెపి దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 16 :**

దేవరకద్ర నియోజకవర్గ కేంద్రాన్ని మున్సిపాలిటీగా ప్రకటించే విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి సూచించారు ఈ విషయమై సోమవారం ఆయన దేవరకద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడారు మున్సిపాలిటీ ఏర్పాటుకు తాము ఏమాత్రం వ్యతిరేకం కాదని కాకపోతే అభివృద్ధి పరంగా ఉపాధి పరంగా ప్రజలకు అన్ని రకాల వసతులు కల్పించిన తర్వాత మున్సిపాలిటీ ప్రకటిస్తే బాగుంటుందని కోరారు. ఇప్పటికే ఆరోఓబీ ఏర్పాటుతో గేటు మూత వల్ల చాలా వ్యాపారాలు దెబ్బతిన్నాయని.. కనీస సర్వీస్ రోడ్లు లేవని బడ్జెట్ ఉన్న పనులు చేయకుండా నిర్లక్ష్యం



వహిస్తున్నరన్నారు.బస్టాండ్ లోపలికి బసులు వెల్లె పరిస్థితిలో లేవని , ఆలోచన లేని ప్రణాళికల వల్ల అభివృద్ధికి అంతరాయం కలిగించోద్ద న్నారు. గ్రామాలో ఉపాధి పరంగా ప్రజలు చాలా ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారు కావున మున్సిపాలిటీ ఏర్పాటుకు ప్రజాభిప్రాయం సేకరించాచి, లాభ- నష్టంలు ప్రజలకు వివరించాలన్నారు. మున్సిపాలిటీ ఏర్పాటయితే ఐదు గ్రామాలకు ఉపాధి హామీ పనులు నిలిచిపోతాయని , వ్యాపారులు స్థానిక ప్రజల నుంచి ట్యాక్సీలు, వేగంగా పెరుగుతాయన్నారు. రియల్ ఎస్టేట్ పరంగా సామాన్య లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. దేవరకద్ర ప్రజల ఆరాధ్య దైవం వీరప్పయ్య స్వామి అలయ అభివృద్ధి, ప్రజల ఉపాధి కొరకు ఏర్పాటు చేసిన 54 షాప్ లతో కూడిన కాంప్లెక్స్ పనులు పూర్తి అయిన ప్రారంభిచడం లేదన్నారు.రెండేళ్లలో పూర్తి చేయవలసిన పనులు వారి వ్యక్తిగత కారణాలవల్ల నాలుగేళ్లు చేనట్లుగ ను పనులు పూర్తయిన సంవత్సరమవుతున్న షాపింగ్ కాంప్లెక్స్ ను ఓపెన్ చేయకపోవడం వల్ల కిరాయిల రూపం లో దేవాదాయ శాఖకు రావలసిన అనగా 54 షాపు లకు గాను సంవత్సరంకు గాను (12 లక్షల 96 వేలు) నష్టం వాటిల్లింది.ప్రజలకి మంచి జరిగేది చేయాలని డబ్బుల కోసం అయితే సొంత వ్యాపారం చేసుకోవాలని ప్రజల ఇబ్బందులు పెట్టే రాజకీయాలు చేయొద్దన్నారు. పనులు పూర్తయి సంవత్సరం అవుతున్న వ్యక్తిగత కక్షలటీ ఎండో మెంట్ షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించకపోవడం దారు ణం అని రెండేళ్ల లో పూర్తి చేయవలసిన పనులు నాలుగే ళ్లు చేశారన్నారు.పనుల పూర్తి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహారించిన గత ఎమ్మెల్యే, పనులు పూర్తి అయిన ప్రారంభించని ప్రస్తుతం ఎమ్మెల్యే ఇద్దరు కలిపి రెండు సంవత్సరాలకు గాను 25లక్షల 92వేలను గుడికి చెల్లించాలి.దేవరకద్ర సమీకృత గురుకుల (ఇంటిగ్రేటెడ్ స్కూల్) 100 నుంచి 120 కోట్ల తో... అన్ని వసతులు ఉన్న దేవరకద్ర, చిన్న చింతకుంట వంటి హెడ్ క్వార్టర్ లో కాకుండా కనీస రవాణా మార్గం లేని ప్రాంతంలో (ఎమ్మెల్యే సొంత గ్రామంలో) ఏర్పాటు చేయడం ఎంత వరకు సబాబు.2000- 2500 వరకు పిల్లలు ఉండే పాఠశాలను , కెమికల్ ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేస్తే పిల్లల, పాఠశాల సిబ్బంది ప్రాణాలతో చెలగాటం అడినట్లే... ఈ విషయంపై పునరాలోచించాలన్నారు.

## అంబులెన్స్ షెడ్ ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కి వినతి



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 16 :**

కుబీర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం కుబీర్ మండలానికి 108 అంబులెన్సు సాంక్షన్ చేయటం జరిగింది కావున తొందర్లోనే అంబులెన్స్ ప్రారంభించేటట్టు చేయాలని అలాగే అంబులెన్స్ షెడ్ ఏర్పాటు చేయాలని మండలం లోని కుబీర్ మండల వాసులు పంచాయితీ ప్రజలు. మండలంలోని ప్రజలు తాసిల్దార్ కి కోరారు. ఈ మేరకు వారు సోమవారం కుబీర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ముంజం సోము వారికి వినీతి పత్రం సమర్పించారు. వారు సానుకూలంగా స్పందించి వెంటనే అంబులెన్స్ షెడ్ ఏర్పాటు చేయిస్తానని వారు కోరడం జరిగింది. కార్యక్రమంలో బి ఆర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు జుమడ ఈ నగేష్ ,వికాస్ తది తరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా రెండవ రోజు ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

**వనపర్తి ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 16 :**



వనపర్తి జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తెలిపారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షల్లో రెండవ రోజు సోమవారం ఉదయం పెపర్ 3, మధ్యాహ్నం పేపర్ 4 నిర్వహించగా పరీక్షలు పకడ్బందీగా ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. అదనపు కలక్టర్ రెవెన్యూ జి . వెంకటేశ్వర్లు ఉదయం వనపర్తి పట్టణంలోని చాణక్య హైస్కూల్ సెంటర్ కోడ్ 4109, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సెంటర్ కోడ్ నెంబర్ 4110 ను సందర్శించి పరిశీలించగా మధ్యాహ్నం పరీక్షలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ కొత్తకోట మున్సిపాలి టీలోని ఉషోదయ టాలెంట్ స్కూల్ లో నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షలను పరిశీలించారు.సోమవారం జిల్లాలోని 31 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 8569 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా పేపర్-3 కు ఉదయం 4329 మంది హాజరయ్యారు. 4240 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఉదయం 50.52 హాజరు శాతం నమోదు అయినట్లు తెలిపారు.మధ్యాహ్నం జరి గిన నాల్గవ పేపరుకు 4288 మంది అభ్యర్థులు హాజరు కాగా 4281 మంది అభ్యర్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జిల్లాలో నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు తెలియజేశారు.

## జిల్లా కేంద్రంలో సీఎం కప్ 2024 ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 16 :**



ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా లెవెల్ సీఎం కప్ 2024 క్రీడలను జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.సోమవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా పాలనాధికారి జిల్లా లెవెల్ సిఎం కప్ 2024 ను జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడుతూ... గ్రామ, మండల స్థాయిలో సిఎం కప్ 2024 క్రీడలను విజయవంతంగా పూర్తి చేసుకొని జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులను అభినందించారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొంది. రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 27 నుండి వచ్చే జనవరి 2 వ తేదీ వరకు నిర్వహించే క్రీడలలో పాల్గొని, రాష్ట్ర స్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలని కోరారు. నేటి నుండి ఈ నెల 21 వరకు 6 రోజుల పాటు వివిధ రకాల క్రీడా పోటీలు జరుగుతాయని, జిల్లా స్థాయిలో కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, బాడ్మింటన్ బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, చెస్, బాక్సింగ్, స్విమ్మింగ్ లతో పాటు మరికొన్ని రకాల క్రీడలు ఉంటాయని, ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి టాస్ వేసి క్రీడలను ప్రారంభించి బెస్ట్ ఆఫ్ లక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటే శ్వర్లు, స్పోర్ట్స్ అధారిటీ ఆఫీసర్ పార్థసారథి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, బండారు దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ప్రజలు సహకరించాలి

**– జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 16 :**
ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా, పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ వినియోగం, సర్వే నిర్వహణపై అదనపు కలెక్టర్లు, ఆర్ డి ఓ, ఎం పి డి ఓ, ఎంపి ఓ లతో టేలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటోంద న్నారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 90863 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు 10594 దరఖాస్తుల సర్వే పూర్తి చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సర్వే కొనసాగుతోందని ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్ లైన్ విధానం ద్వారా పంపించడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇల్లు సర్వే చెయడం జరుగుతుందనీ, ప్రజలు ఆందోళన చెందవద్దనీ, ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలనీ, ఎలాంటి సందే హాలు ఉన్న సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శుల ను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదాకలెక్టరేట్లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ జిల్లా ప్రజలను కోరారు.

# గ్రూప్ 2 రెండవ రోజు పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**– పలు పరీక్షా కేంద్రాల లోపల పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలన**
**– పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) కొనసాగింపు**
**– జిల్లా వ్యాప్తంగా 29 సెంటర్ల నందు కొనసాగుతున్న గ్రూప్ 2 పరీక్షలు**
**– జవాబు పత్రాల తరలింపు వరకు పోలీసు బందోబస్తు కొనసాగింపు**
**– రెండవ రోజు 10,428 అభ్యర్థులకు గాను 5774 అభ్యర్థులు హాజరై,4654 అభ్యర్థులు గైర్హాజరయ్యారు**



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 16 :**
రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్న గ్రూప్-2 రెండవ రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఆదిలాబా ద్ జిల్లాలోని 29 కేంద్రాల నందు కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. రెండవ రోజు పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి సిబ్బందికి పని సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల లోపల మరియు పరిసర ప్రాంతాల నందు క్షుణ్ణంగా పరిశీలిం చాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉందని తెలిపారు. ఎలాంటి సభలు ర్యాలీలు సమావేశాలకు అనుమతులు లేవని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలను పర్యవేక్షిస్తూ నిరంతరం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తుండాలని సూచించారు. కార్యక్ర మంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరి మృతి



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 16 :**
ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ లో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానిక నాగార్జున నగర్కు చెందిన శృంగారె దత్త(65 )తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ సోమవారం వేకువ జామున మృతి చెందాడు. ఎస్సై సంజీవ్ కథనం ప్రకారం ఉదయం ఇంటి నుంచి బస్టాండ్ కు వెళ్తుండగ గ్రామ పంచాయతీ వద్ద భైంసా డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని ముందుగా భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ లోని ఒక ప్రైవేటు హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**– బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 16 :**
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# 48వ డివిజన్ స్థిర నివాసి

**– హుస్సేన్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసి నివాళులర్పించిన డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు గారు!**

**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:-**
నేడు 48 డివిజన్ స్థిర నివాసి తెలుగుదేశం పార్టీ క్రియాశీల కార్యకర్త షేక్ హుస్సేన్ గారి ఆకస్మిక మృతి పట్ల డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి మృతునికి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ 10,00రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి శోకసముద్రంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులకు అండగా ఈ డివిజన్ కార్పొరేటర్ గా మీకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని మనోధైర్యాన్ని కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్, సింగం అంజయ్య, కంకిపాటి శ్రీనివాసరావు డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ మైనారిటీ నాయకులు షేక్ బాబా, డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, జహీర్, అబ్దుల్, ఆరిఫ్, గఫూర్, కృష్ణ ప్రసాద్, యూసఫ్, మహబూబ్ తదితర మిత్రులు పాల్గొనడం జరిగింది.

# గ్రూప్-2 పరీక్ష కేంద్రంను ఆకస్మిక తనిఖీ



**– జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) డిసెంబర్ 16**

సోమవారం ములుగు మండలం జీవంతరావు పల్లి లోని తెలంగాణ మాడల్ స్కూల్ కాలేజ్ లో గల పరీక్ష కేంద్రంలోని గ్రూప్-2 పరీక్ష కేంద్రమును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. టిజిపిఎస్సి నిబంధనలు మేరకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న నియమా న్ని ఆయన పాటించారు. తన సెల్ ఫోన్ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు, అధికారులకు తగు సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓఎంఆర్ )పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని పరీక్ష ముగిసేంతవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 09 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా, సక్రమంగా జరిగేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



**– జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) డిసెంబర్ 16 :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి 27 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్య లను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీ లన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాల ని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, సి పి ఓ ప్రకాష్, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి ఈ ఓ పాణినీ, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేనీ, డి ఎం డి సి ఎస్ ఓ రాం పతి, ఎస్సి వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, బి సి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, డిడబ్లుఓ ఇంచార్జీ శిరీష, ఎల్ డి ఎం జయ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణ వేగవంతం చేయాలి

**– అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్**

**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 16 :**



ఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు.ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తుంది. సోమవారం ఉదయం అదనపు కలక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణ ప్రక్రియను పరిశీలించారు. పకడ్బందీగా సర్వే నిర్వహించడంతో పాటు సర్వే త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో 750 కన్నా ఎక్కువ ఇళ్ళు ఉంటే మరో లాగిన్ సృష్టించి మరొక రికి సర్వే బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఉదయం పెద్దగూడెం, పెద్దగూడెం తాండాలో సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్ సాయంత్రం బ్రహ్మం గారి వీధి, కొత్తకోట మున్సిపాలిటీలో సర్వేను పరిశీలించారు.